ప్రజాశక్తి

శనివారం 29 జులై 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

రైతు కష్టం నీటి పాలు

- వర్షాలతో నిండా మునిగిన అన్నదాతలు
- 1,30 లక్షల ఎకరాల్లో వరి మునక
- రూ. 127 కోట్లకుపైగా నష్టం

నందిగామ మండలం గణపవరం వద్ద జాతీయ రహదారిపై వరద నీరు

ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి, వారధి వద్ద నీట మునిగిన షెడ్లు, ఇళ్లు (అంతర్‌చిత్రంలో)

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ప్రకృతి వైపరీత్యానికి ప్రభుత్వ నిర్లక్ష్యం తోడవడంతో అన్నదాతలు నిండా మునిగారు. కాల్వలు, డ్రయిన్లలో పూడిక, తూడు, గుర్రపుడెక్క తొలగించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు కృష్ణాజిల్లాలో లక్షా 29 వేల 936 ఎకరాల్లో వివిధ పద్ధతుల్లో సాగవుతూ వివిధ దశల్లో ఉన్న వరి పంట ముంపుకు గురైంది. ముంపుకు గురైన వరి పొలాలు రోజుల తరబడి నీటిలో నాన డంతో కుళ్లిపోయాయి. రైతు రెక్కల కష్టం, పంట సాగుకు పెట్టిన కోట్లాది రూపాయల పెట్టుబడి నీటి పాలైంది. నిబంధనలు అడ్డుగా ఉండటంతో ప్రభుత్వం నుంచి పరిహారం అందే అవకాశం లేదని ఆందోళన చెందుతున్నారు. మళ్లీ సాగుకు అవసరమైన వరి విత్తనాలు మార్కెట్లో అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. విత్తనాల కోసం రైతు భరోసా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

విస్తారంగా కురిసిన వర్షాలకు కోడూరు మినహా కృష్ణాజిల్లాలోని మిగిలిన 24 మండలాల్లో 237 గ్రామాల్లో 1,27,587.23 వివిధ పద్ధతుల్లో సాగవుతున్న వరిపైరు, మరో 2,348.68 ఎకరాల్లో వరి నారుమళ్లు దెబ్బతిన్నాయి. నాట్లు వేయడానికి ఎకరాకు రూ.12 వేలు, వెద పద్ధతిలో సాగుకు ఎకరాకు రూ.8 వేలు, నారుమళ్లు పెంచడానికి, దుక్కులకు ఎకరాకు రూ.4 వేల చొప్పున రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టారు. సగటున రూ.10 వేల చొప్పున పెట్టుబడిని పరిగణలోకి తీసుకున్నా నాట్లు, వెద పద్ధతిలో సాగు చేసిన రైతులకు రూ.127.58 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది. నారుమళ్లకు అయిన ఖర్చు అదనం. విపత్తులు ఏర్పడిన సందర్భాల్లో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. పరిహారం, బీమా చెల్లింపులకు ప్రభుత్వం ఈ క్రాప్ నమోదును ప్రామాణికంగా తీసుకుంటోంది. అయితే జిల్లాలో పంటసాగు మొదలై నెల రోజులైనా ఇప్పటి వరకు ఈ క్రాప్ నమోదు ప్రారంభం కాలేదు. ఈనేపథ్యంలో ఈ క్రాప్ నమోదు తప్పనిసరి నిబంధనను తొలగిస్తేనే నష్టపోయిన రైతులకు పరిహారం అందించడానికి వీలవుతుంది.

జాతీయ రహదారిపై వరద తగ్గుముఖం : వాహనాలు రాకపోకలు పునరుద్ధరణ

ప్రజాశక్తి- నందిగామ, కంచికచర్ల : ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద 65వ నంబరు జాతీయ రహదారిపై వరద ఉధృతి శుక్రవారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు మునేరు ఉగ్రరూపం దాల్చడంతో ఈ రహదారిపై గురువారం మూడు అడుగులు పైబడి అర కిలోమీటర్ వరకు వరద నీరు ప్రవహించింది. శుక్రవారం వరద ఉధృతి తగ్గి అడుగుమేర జాతీయ రహదారిపై ప్రవహించింది. దీంతో సాయంత్రం నుండి ఈ రహదారిపై రాకపోకలను పునరుద్ధరించారు. జాతీయ రహదారిపై అక్కడక్కడ గుంటలు పడడంతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నారు. మునేరు ఉధృతితో గురువారం రాత్రి 7 గంటల నుండి విజయవాడ – హైదరాబాద్ మధ్య మధ్య రాకపోకలు నిలిచిపోగా, ట్రాఫిక్‌ను వేరే మార్గాల్లో మళ్లించారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే వాహనాలను నందిగామ నుండి మధిర వయా కంచికచర్ల మీదుగా విజయవాడవైపు, అలాగే తెలంగాణ రాష్ట్రం హుజూర్‌నగర్ నుండి మాచర్ల గుంటూరు మీదుగా వాహనాల రాకపోకలను మళ్లించారు. అలాగే విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను గురువారం రాత్రి ఇబ్రహీంపట్నం నుండి మైలవరం, తిరువూరు మీదుగా తెలంగాణా రాష్ట్ర ఖమ్మం, సూర్యాపేట మీదగా మరలించారు. అయితే కొన్ని వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో జాతీయ రహదారి పక్కనే కీసర నుండి కంచికచర్ల వరకు నిలిపివేశారు. ప్రయాణీకులు రోడ్డు పక్కనే ఆశ్రయం పొందారు. మరికొందరిని ఐతవరం వద్ద జిల్లా పరిషత్తు పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు.

కంచల రహదారికి భారీ గండి

ప్రజాశక్తి -నందిగామ : మునేరు వరద తగ్గుముఖం పడుతున్న సమయంలో నందిగామ మండలం కంచల గ్రామ రహదారికి భారీ గండి పడింది. దీంతో కంచల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. కంచల, కొత్త కంచల గ్రామాలు వెళ్లడానికి చందర్లపాడు మండలం తొర్లపాడు గ్రామం వైపు నుంచి తిరిగి రావాల్సి వస్తోంది. విద్యుత్ స్తంభాలు సైతం ఒరిగిపోయాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామం చుట్టూ మునేరు పరీవాహ ప్రాంతం కావడంతో నాలుగు వైపుల నుండి వరద ప్రవేశించింది. దీంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గ్రామంలోని సుమారు 500 ఎకరాల్లో టమోటా, ఆకు కూరలు, పూల తోటలు పూర్తిగా నీట మునిగాయి.

బ్యారేజికి పెరిగిన వరద ఇన్‌ఫ్లో 2.60 లక్షల క్యూసెక్కులు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రకాశం బ్యారేజికి వరద ఉధృతి పెరిగింది. మునేరు, కట్టలేరు, వైరా, పాలేరు వాగుల నుంచి శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయానికి రెండు లక్షల 60 వేల క్యూసెక్కుల వరద నీరు బ్యారేజికి వచ్చి చేరుతోంది. దీంతో బ్యారేజికి చెందిన 10 గేట్లను ఏడు అడుగులు, మరో 60 గేట్లను ఆరు అడుగుల మేర ఎత్తి వరద నీటిని దిగువకు పంపుతున్నారు. వరద ఉధృతి క్రమంగా తగ్గే అవకాశం ఉందిన బ్యారేజి అధికారులు తెలిపారు. సాయంత్రం 6 గంటల సమయంలో 2.68 లక్షల క్యూసెక్కుల వరద నీరు రాగా, 2.59 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు పంపుతున్నారు.

వైద్య ఆరోగ్య రంగానికి స్వర్ణయుగం : మంత్రి రజని

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో రూ.8,500 కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయని, రాష్ట్రానికి ఇది స్వర్ణయుగమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలను ఆమె జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.టి. కష్ణబాబుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి రజని మాట్లాడుతూ రూ.550 కోట్లతో 64 ఎకరాల్లో మచిలీపట్నం మెడికల్ కళాశాల అత్యంత ఆధునిక సదుపాయాలతో పటిష్టంగా నిర్మితమవుతోందన్నారు. ఈఏడాది సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే ఈ కాలేజీలకు జాతీయ వైద్య విధాన మండలి అనుమతులు వచ్చాయన్నారు. తొలుత ఆమె మచిలీపట్నం వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ వింగ్, డిజిటల్ పోడియంను, నిర్మాణాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపాల్స్ స్వర్ణలత, ఆశాలత, హాస్పటల్ సూపరింటెండెంట్ జి.ఎస్.రమేష్, మచిలీపట్నం ఆర్డిఓ ఐ. కిషోర్, మెగా ఇంజనీరింగ్ సంస్థ సైట్ ఇంజనీర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలను పరిశీలిస్తున్న మంత్రి విడదల రజని

అన్యాక్రాంతమైన భూములను పేదలకు పంచాలి

గుడివాడ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం నేత ఆర్.రఘు డిమాండ్

ప్రజాశక్తి - గుడివాడ : నందివాడ మండలంలో అన్యాక్రాంతమైన భూములను వెంటనే పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు డిమాండ్ చేశారు. మండలంలో ఆక్రమణలకు గురైన అసైన్డ్ భూములను తిరిగి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో గుడివాడ ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘు మాట్లాడుతూ నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలో ఇలపర్రు ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీ భూములు 125 ఎకరాల వరకు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. ఈ భూముల కోసం అనేక ఏళ్లుగా పేదలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. అలాగే అనమనపూడి ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీ భూములు 43 ఎకరాలు కూడా అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. వీటిపై ఆర్‌డిఒ కార్యాయలంలో వినతిపత్రాలు సమర్పించామన్నారు. ప్రభుత్వం విచారణ జరిపి ఈ భూములను ఇలపర్రు, అనమనపూడి గ్రామాల్లో ఉన్న దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి రోజా మూడు నాలుగు నియోజకవర్గాల సమీక్షా సమావేశంలో జిల్లాలో ఎసైన్డ్ భూములపై కమిటీలు వేసి 555 ఎకరాల అసైన్డ్ భూముల జాబితాను ప్రభుతానికి పంపినట్లు పేర్కొన్నారు. అయితే వాస్తవంగా అనేక సంవత్సరాల నుంచి నందివాడ మండలంలో ఎసైన్డ భూములు పేదలకు పంపిణీ చేయాలని పోరాటాలు నిర్వహిస్తున్నా

(మిగతా 6లో)

ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఆర్.రఘు

గంజాయి ముఠా అరెస్ట్

గంజాయి వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ రమేష్

ప్రజాశక్తి మైలవరం : గంజాయి కలిగి ఉన్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు మైలవరం ఏసిపి ఎం. రమేష్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మైలవరం పరిసర ప్రాంతాల్లో నిషేధిత మత్తు పదార్ధాలు అసాంఘిక కార్యకలాపాలను నిషేధించడానికి నిఘా ఏర్పాటు చేశామన్నారు. మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలవరం, కొత్తూరు తాడేపల్లి, చెవుటూరు, నూజివీడులకు చెందిన ఐదుగురిని అదుపులో తీసుకొని వారి వద్ద ఉన్న ఐదు కేజీల గంజాయి 110 గ్రాముల హాషిష్ ఆయిల్ (లిక్విడ్ గంజాయి) కలిగివున్న మరో బాలుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీటి విలువ రూ.75 వేల వరకు ఉంటుందన్నారు. వీరు మైలవరానికి చెందిన జాఫర్, వెంకట్, శివ అనే వారి నుండి గంజాయిని కొనుగోలు చేశారని శివ వెంకట్ జాఫర్లు ప్రస్తుతం గంజాయి కేసుల్లో అరెస్టయి జైల్లో ఉన్నారన్నారు. మైలవరం సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 36 మందిని గంజాయి కేసుల్లో అరెస్టు చేయగా వీరిలో 30 మంది నూజివీడు, రాజమండ్రి జైలులో ఉన్నారన్నారు. గంజాయి అమ్మిన కొన్న నేరమని పట్టుబడిన వారిపై సస్పెక్ట్ షీట్ తెరుస్తామని హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 14500కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ హరి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ భూమిపై జీవులు బతకాలంటే సహజ వనరులైన గాలి, నేల, నీరు, మొక్కలు, ఖనిజాలు, సహజవాయువులు సమ స్థితిలో ఉండాలని తెలిపారు. జనాభా పెరిగి, జీవన శైలిలో మార్పులొచ్చాయని మానవ కార్యకలాపాలు పెరగడంతో సహజ వనరులు తగ్గిపోవడంతో పాటు వృథా చేయటం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఎఇ ఫణి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిల్ మరియు కో- ఆప్షన్ సభ్యులు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల వైస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు మహిళా సాధికారత కార్యక్రమంలో మహిళల యొక్క జీవనోపాధిని మెరుగు పరిచేందుకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు శ్రీనిధి, ఉన్నతి లింకేజీ రుణాల ద్వారా లబ్ధిదారులు గొర్రెలు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలో వివిధ గ్రామాల్లో 24 మంది లబ్ధిదారులకు ఒక్కొక్క యూనిట్ 6 గొర్రెలు, ఇన్సూరెన్స్, మెడికల్ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ రామినేని దేవిప్రవణ్య వీరస్వామినాయుడు, వైస్ ఎంపిపి - 1చాట్ల రాబర్ట్, సర్పంచి మల్లాదిరాణి, రైతు సలహా మండలి అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు), రామినేని వీరాస్వామి నాయుడు ఎంపిడిఒ విష్ణు ప్రసాద్, వెలుగు ఎపిఎం శ్రీనివాస్, మండల సమాఖ్య ప్రతినిధులు, వైఎస్ఆర్ క్రాంతి పద సిబ్బంది సిసిలు, ఆపరేటర్, అకౌంటెంట్, విఒఎలు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి వైఎస్ఆర్సిపి మున్సిపల్ కౌన్సిలర్లు సబ్ కలెక్టర్ ఆదితి సింగ్‌ని విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలిసి కొండపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల విషయమై చర్చించారు. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు పరిపాలన పై దష్టి సారించడం పోవడంపై శానిటేషన్ కొండపల్లిలో బాగాలేదని, మట్టి రోడ్లపై కనీసం డస్ట్ కూడా తోలించకపోవడం మంచినీటి సదుపాయంపై కూడా చర్చించినట్లు కౌన్సిలర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు, వైస్ చైర్ పర్సన్ అభ్యర్థి బాడిశ నాగరాజ కుమారి కౌన్సిలర్లు అడపా వెంకయ్య నాయుడు, మొగిలి దయాసాగర్, మోటూరి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

ఆంజనేయవాగు సెంటర్లో నడకదారి కల్పించాలి : సిఐటియు

నిరసనలో సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గణపతిరావు రోడ్డు, కేటి రోడ్డు గ్రీనరీ ఏర్పాటు చేయాలని, అలాగే ఆంజనేయ వాగు జంక్షన్‌లో పాదచార్లకు మధ్యలో నడకదారి ఉంచాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కేటి రోడ్డును సిమెంట్ రోడ్డుగా నిర్మాణం చేసిన నేపథ్యంలో రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మాణం చేపట్టారని, అయితే ఆంజనేయ వాగు సెంటర్ నుంచి లోపలకు వెళ్లే స్థానికులకు మధ్యలో దారి కల్పించాలని కోరుతూ సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వాగు సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనకి మద్దతుగా సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం - పచ్చదనం విజయవాడ నగరంలో తగ్గుముఖం పడుతుందన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ పుండ్కర్‌కి వినతి పత్రం ఇచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయ మన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు కే. సూరిబాబు, మట్టి లిఫ్ట్ వర్కర్స్ నగర కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, వి. రాజు. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులకు పార్టీ కండువా కప్పుతున్న అయ్యన్న పాత్రుడు తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్ నాయకులు గుర్రం కొండ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సిహెచ్.అయ్యన్నపాత్రుడు, తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎస్.కె.నాగుల్ మీరా, బుద్ద వెంకన్న సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ పార్టీ నాయకులు పీతల హరిబాబు, తాజానోద్దీను నాయక్, పీతల బంగారు బాబు, రాయుడు, వెంకటేశ్వర యాదవ్, ఆటో యూనియన్ ఎస్.కె ఖాజా ఖాన్, రమేష్ నాయక్, మరో 120 మంది తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని గుర్రం కొండ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు టి. ప్రభుదాస్, సాదరబోయిన ఏడుకొండలు, నాగోతి రామారావు, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), నందకుమారి తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్య కింద రూ. కోటి సాయం : వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విదేశీ విద్య పథకంకి సెలక్ట్ అయిన ఫణి కుమార్ కి అతని చదువుకోసం కోటి రూపాయలు ఆర్థికసాయం సీఎం జగనన్న అందించడం అభినందనీయమని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విద్యార్థి ఫణికుమార్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వెలంపల్లి మాట్లాడుతు విదేశీ విద్య పథకం ద్వారా కోటి రూపాయలు ఆర్య వైశ్యుడికి ఇచ్చిన ఏకైక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.

నేడు టిడిపి మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శనివారం ఉదయం 9 గంటలకు 48వ డివిజన్‌లోని చిట్టినగర్ మోతీమసీదు షాదీఖానాలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరగుతోందని డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ అన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాద్, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా ఆధ్వర్యంలో ఏర్పాటవుతున్న ఈ వైద్యశిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని తమ వైద్యసేవలను అందచేస్తారని చెప్పారు. ఈ మెడికల్ క్యాంప్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్, ఉచిత నేత్ర పరీక్షలు, కళ్లజోళ్ల పంపిణీ, దంత పరీక్షలు, జనరల్ మెడిసన్, గుండె పరీక్షలు, ప్రసూతి పరీక్షలు చేస్తారన్నారు. పెద్దసంఖ్యలో పాల్గొని చికిత్సలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

నూతన పాలసీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ సరికొత్త ప్రొడక్ట్ పాలసీ ఎన్ గెయిన్ను తీసుకువచ్చినట్లు సంస్థ ఇన్‌ఛార్జి ఎస్.ఆర్.కె. ప్రసాద్ ఒకప్రకటనలో తెలిపారు. ఇది సమగ్ర జీవిత బీమా కవరేజ్ అందించడంతో పాటుగా ప్రమాదవశాత్తూ మరణం, ప్రమాదం కారణంగా శాశ్వత వైకల్యం నుండి రక్షణ అందిస్తుందన్నారు. అలాగే దీర్ఘకాలిక సంపదను నిర్మించడానికి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి మార్కెట్ ఆధారిత రాబడిని సైతం అందిస్తుందని తెలిపారు. ఈపథకం వార్షిక ప్రీమియం కంటే 100 రెట్లు అధిక జీవిత బీమా కవరేజీని అందిస్తుందన్నారు. ఈక్విటీ డెట్‌లో 18 ఫండ్ ఆప్షన్‌లను అందించడం ద్వారా కస్టమర్లు గరిష్ట రాబడిని పొందే విధంగా చేస్తుందన్నారు. కస్టమర్‌లకు వారి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి రక్షణ, దీర్ఘకాలిక పొదుపు యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందిస్తుందని తెలియచేశారు.

మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో సంఘం రాష్ట్ర 21వ మహాసభల నిర్వహణ చరిత్రలో అతిపెద్ద కార్యక్రమంగా నిలిచిపోయేలా ఆగస్టు 21, 22 తేదీల్లో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు చెప్పారు. గాంధీనగర్ ఎన్జీవో హోం రాష్ట్ర కార్యాలయంలో మహాసభల గోడపత్రికను గౌరవ అతిథి, ప్రభుత్వ సలహాదారు ఎన్.చంద్రశేఖరరెడ్డితో కలిసి బండి శ్రీనివాసరావు, కె.వి.శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ కరోనా కారణంగా గత మహాసభను నిర్వహించలేకపోయామన్నారు. ఈ మహాసభలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభ ద్వారా ఉద్యోగుల వాణి ప్రతిధ్వనించేలా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సంక్షేమ విభాగం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నలమారు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు, వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

కెవికె శాస్త్రవేత్తల సూచనలు

జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లాలో ప్రతి పంట ప్రస్తుతం 30 రోజుల దశలో ఉన్నది. జులై రెండవ పక్షంలో చాలా చోట్ల సగటు వర్షపాతం కంటే అధికంగా నమోదు కావడం జరిగింది. సరియైన యాజమాన్య చర్యలను పాటించడం ద్వారా ప్రతి పంటకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడాలని జిల్లా వాతావరణ విభాగం మరియు గరికపాడు కృషి విజ్ఞానకేంద్రం (కేవీకే) ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఇంచార్జి డాక్టర్ మధువాణి తెలియజేస్తున్నారు. వర్షాలు తగ్గగానే, వీలైనంత త్వరగా, మురుగు నీరు తొలగించి అంతరకృషి చేసి, నేల అరునట్లు చేయాలి. ఎకరానికి 25-30 కిలోల యూరియా, 10-15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ నిచ్చే ఎరువులను అందించాలి. అధిక తేమ వలన మొక్కలు భూమినుండి పోషకాలను గ్రహించే స్థితిలో వుండవు. అటువంటి పరిస్థితులలో మొక్కలు ఎర్రబడటం, వడలటం, ఎండిపోవడం జరుగుతుందని తెలిపారు.

మునేరు వద్ద ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం మునేరు వద్ద డిప్యూటీ కలెక్టర్, కార్యనిర్వహణాధికారి కె.రమేష్ నాయుడు ధర్మకర్తల మండలి చైర్మన్ ఇంజం చెన్న కేశవరావు , ఆలయ అధికారులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునేరు ముంపునకు గురైన వరద బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వుండాలని, వరదలు తగ్గాలని, అందరూ క్షేమంగా ఉండాలని పూజలు చేశారు. రెండు రోజులు నుంచి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఉదయం అల్పాహారం రెండు పూటల భోజన సదుపాయాలు అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది, ధర్మకర్తలు పాల్గొన్నారు.

యానాది కాలనీ బాధితులకు సామినేని హామీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జగ్గయ్యపేట పట్టణంలోని పాలేరు పొంగి పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో జగ్గయ్యపేట పట్టణం 24వ వార్డ్ యానాది కాలనీలోకి వరద నీరు ప్రవహించి పలువురు నిరాశ్రయులయ్యారు. దీంతో స్పందించిన ఉదయభాను గురువారం రాత్రి ముంపునకు గురయ్యే గృహాల బాధితులకు సహాయక చర్యలు చేపట్టారు. దగ్గరలో ఉన్న ఉర్దూ పాఠశాలలో సుమారు 15 కుటుంబాలను తరలించి వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం యానాది కాలనీలో పర్యటించిన ఉదయభాను బాధితులతో మాట్లాడారు. ప్రతి యేటా పాలేటికి వరదరావడంతో యానాది కాలనీవాసులు గృహాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా బలుసుపాడు రోడ్‌లోని జగనన్న కాలనీలో బాధితులందరికీ స్థలాలు ఏర్పాటు చేసి తానే స్వయంగా సొంత ఖర్చుతో గృహాలు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. యానాది కాలనీ పాలేటి ఒడ్డున ఉండడం వల్ల పట్టాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదన్నారు. కావున కాలనీ వాసులంతా గృహాల కోసం స్థానిక కౌన్సిలర్‌కు పేర్లు ఇవ్వాలని సూచించారు. అనంతరం బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

పైపులైన్ల ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 56వ డివిజన్‌లో నుతంగా నిర్మించనున్న మంచినీటి పైపులకు శుక్రవారం పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ అందరికీ మంచి నీళ్ళు ఇవ్వడం కోసం నూతన పైపు లైన్లను వేయడం జరుగుతుందన్నారు. ఓల్డ్ ఆర్ఆర్ పేట ప్రజలకు మంచినీటి కష్టాలు తీర్చనున్నట్లు చెప్పారు. కొత్త వాటర్ ట్యాంక్ కూడా నిర్మిస్తున్నామన్నారు. డివిజన్ అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. సుమారు రూ. 19 లక్షల వ్యయంతో నూతన పైపు లైనలకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు.

30న రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి మైలవరం : 30వ తేదీన విజయవాడలో జరిగే కర్షక కార్మిక సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మంగాపురం గ్రామంలో శుక్రవారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ గోడ పత్రికలను అంటించారు.

31న మహాధర్నా

ప్రజాశక్తి మైలవరం : మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. 31న విజయవాడలో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం మండల అధ్యక్షురాలు బి శేషమ్మ వరలక్ష్మి సంపతి నేలవేణి లీల తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని సంరక్షించుకుందాం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: అంతరించిపోవడానికి అంచున ఉన్న మొక్కలు, జంతువులను రక్షించడమే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రధాన లక్ష్యం అని ఎంపిపి రామినేని దేవిప్రవిణ్య వీరస్వామినాయుడు అన్నారు. కొత్త రెడ్డిగూడెం ఎస్‌సీ కెనాల్ ప్రక్కన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపిపి రామినేని దేవి ప్రవిణ్య వీరస్వామి నాయుడు జడ్పిటిసి సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

మణిపూర్ ఘటనలపై నిరసన

ప్రజాశక్తి - చల్లపల్లి : మణుపూర్‌లో జరుగుతున్న మారణకారులను ఆపి శాంతియుత వాతా వరణం నెలకొల్పాలని, అవిశ్వాస తీర్మానాన్ని ఇండియా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని బలపరచాలని కోరుతూ శుక్రవారం చల్లపల్లిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిత్రపక్షాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు జనార్ధన్, బిఎస్‌ఐ జిల్లా కోశాధికారి సోడాబత్తిన ఆదినారాయణ, రిటైర్స్ పెన్సర్స్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శి అన్సారి, కాంగ్రెస్ నాయకులు మీరు రిజ్వాన్ , సిపిఎం నాయకులు నంద్యాల ప్రభు, వెనిగళ్ళ వసంతరావు లంకపల్లి సత్యం, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు చల్లపల్లి గంగాభవాని, మహమ్మద్ కరీముల్లా, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రావు, ఎండి బాషు, గోళ్ల సాంబశివరావు, బొందలపాటి వెంకటేశ్వరరావు, పాము నాంచారయ్య, పేరుబోయిన భాగ్యరాజు, బళ్ళ వెంకటేశ్వరరావు, దేవు నాగేశ్వరరావు, టాక్సీ స్టాండ్ మాజీ అధ్యక్షులు నర్ర సురేంద్ర, వక్కలగడ్డ ప్రసాద్, వాసు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మణిపూర్‌లో జరిగిన అమానుష హింస,దౌర్జన్యాలను ప్రజలు, కార్మికులు తీవ్రంగా ఖండించాలని మండల సిఐటియు అనుబంధ అంగన్వాడీ యూనియెన్ కార్యదర్శి గరికపాటి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కవుతరం లో నిరసన ధర్నా ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వి.శ్రీని వాసరావు సెక్టార్ లీడర్స్ కె.నాగమణి, బి.భాగ్యలక్ష్మి, సభ్యులు చాముందేశ్వరి, టి.నాగమణి, రాజనికుమారి, నవిత, సుజాత, మస్తాన్బీ, విజయకుమారి, వెంకటేశ్వరమ్మ, శారద, సుభాషిణి, తులసి, లక్ష్మిశైలజ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

గుడ్లవల్లేరులో...

జగనన్న సురక్షలో సర్టిఫికెట్లు పంపిణీ

మాట్లాడుతున్న పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని మంటాడలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, మొవ్వ మార్కెట్ ఉపాధ్యక్షులు కొడాలి రాంబాబు, అలివేలుమంగ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోడిపోయిన కోటేశ్వరావు, రమాదేవి, మంటాడ గ్రామ కార్యదర్శి స్వామి, అగ్నిపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు అజీజ్, వేమూరి రమేష్, మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలో గల 13 సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ఎంపీడీవో కే వి సుబ్బారావు తెలిపారు. ఘంటసాలపాలెంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా 5455 సర్టిఫికెట్లను జారీ చేశామన్నారు. జడ్పిటిసి తుమ్మల మురళీకష్ణ, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకటరావు, ఘంటసాలపాలెం, తాడేపల్లి సర్పంచులు దోనే రజని, పడమట సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, ఎంపీటీసీ కొల్లూరి విజయ, కొత్తపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ తాతినేని వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.

రూ.60 లక్షల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-గన్నవరం : ఆత్కూరు ఎస్ఐ శ్రీనివాస్ బందం గన్నవరం మండలం చిన్న అవుటపల్లి గ్రామం వద్ద ట్రక్ ఆటలో తరలిస్తున్న 60 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి జయసూర్య మాట్లాడుతూ ఏలూరు వైపు నుండి విజయవాడ వైపు వెళ్ళే జాతీయ రహదారిపై ఆర్టిఎ చెక్ పోస్ట్ దగ్గరలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక ట్రక్ ఆటోలో తరలిస్తున్న 304 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దీని విలువ సుమారు 60 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. చిత్తూరు జిల్లాకు చెందిన మల్లెల రాజమ్మ, మల్లెల వెంకటరమణ, ఆవుల సంతోష్, ఆవుల లక్ష్మిలను అరెస్టు చేసి ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు

గుర్రపు డెక్క తొలగింపు

ప్రజాశక్తి-పమిడిముక్కల : వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్‌రాజా డిమాండ్ చేశారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని చోరగుడి వద్ద పూడిక తీతలు పనులు, గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గుర్రపు డెక్క తొలగించడకపోవడం, కాలువల్లో పూడికలు తీయకపోవడంతోనే అకాల వర్షాలకు రైతుల పంటలు దెబ్బతిన్నా యన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కందిమల్ల సుబ్రహ్మణ్యం,నాదెళ్ల సుబ్ర హ్మణ్యం, మైనేని నరేంద్ర, సాంబశివరావు,శ్రీనివాసరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి -ఉయ్యూరు : సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధనకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎం ప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కష్ణాజిల్లా రీజియన్ ఆధ్వర్యంలో ఉయ్యూరు విజన్ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి రెండో రోజు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మోహన్ రావు, 104 యూనియన్ నాయకుడు రాఘవేంద్రరావు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పెనమలూరు : వణుకూరు గ్రామంలో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. అలాగే జగనన్న కాలనీలోకి వరద నీరు చేరింది. నీటిలో నానిన వరినారు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. దీంతో రైతులు, కౌలు రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. వెంటనే ప్రభుత్వం స్పందించి మునిగిపోయిన పొలాలు సర్వే చేసి ఎకరానికి రూ.10 వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం పెనమలూరు మండల నాయకులు మరిది భాస్కర్ రావు, ఉప్పాడ త్రిమూర్తులు, జోనపూడి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముంపునకు గురైన పొలాలను వారు శుక్రవారం పరిశీలించారు.

రైతాంగ సమస్యలపై ఎంఎల్ఎకు అవగాహన లేదు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రైతాంగ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు ఏమాత్రం అవగాహన లేదని టిడిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకుల అక్రమ వట్టి తవ్వకాల వల్లే గుండేరుకు గండి పడిందని, ప్రకతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. రైతు బాంధవుడు మండలి బుద్ధ ప్రసాద్ అని, రైతుల సమస్యలపై అవగాహన లేని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అని విమర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటించి ప్రకతి వైపరీత్యాలు వస్తుంటాయి పోతూ ఉంటాయి దీనికి ప్రతిపక్షాలు గొడవ చేయడం తగదని అనడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బండే రాఘవ, కర్ర సుధాకర్, మాచవరపు ఆది నారాయణ, బచ్చు రఘునాథ్, మండలి రామ్మోహన్రావు, ఎలవర్తి చిన్న పాల్గొన్నారు

పొంగుతున్న బుడమేరు ఆగిన రాకపోకలు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు నుండి లంకపల్లి గ్రామాల మధ్య బుడమేరు రహదారిపై పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గుర్రపు డెక్క పెద్ద ఎత్తున నిలిచిపోయింది. మూడు అడుగుల ఎత్తున నీళ్లు రోడ్డుపై వెళ్లడంతో ప్రజలు రోడ్డుపై వెళ్లేందుకు భయపడుతున్నారు. ఉయ్యూరు, తేలప్రోలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. గుర్రపు డెక్క అడ్డు వచ్చి దీన్ని తొలగించడానికి కనీసం మండల రెవెన్యూ అధికారులు గానీ పంచాయతీరాజ్ అధికారులు గానీ అక్కడ కానరావడం లేదు. నాయకుల మెప్పు కోసం గుర్రపు డెక్క తీసి ఫోటోలు దిగి చల్లగా జారుకున్నారు. కనీసం ఈరోజు ఒక్క అధికారి కానరావడం లేదు ఏదైనా నీటి ప్రవాహంలో ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

బాధితులకు అండగా ఉంటాం : వంశీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం రామన్నగూడెం గ్రామంలో అకాల వర్షాల కారణంగా ముంపుకు గురైన ఇళ్లను ఎమ్మెల్యే వంశీ సందర్శించారు. గ్రామంలో పర్యటించి ఇళ్లలోకి నీరు రావడం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఓదార్చారు. గ్రామస్థులకు భోజనసదుపాయం కల్పించారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు.చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం అభివద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఎమ్మెల్యే రమేష్ బాబు, వైసీపీ రైతు విభాగం ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు విచ్చేసి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో చేపట్టిన అభివద్ధి పనులు పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడీసీ డీఈ పీ.వేణుగోపాల్, ఆసుపత్రి సూపరింటెండెట్ జ్ఞానరత్న, ఎంపీడీఓ సీ.హెచ్.సీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, వైద్యులు సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాధ్, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతా రామారావు (ఫణి), ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ అర్షద్, పార్టీ నాయకులు వెనిగళ్ల తారక జగదీష్, పిన్నిగంటి రాఘవరావు (రవి) పాల్గొన్నారు.

రైతులకు రూ.15 వేల నష్టపరిహారం చెల్లించాలి : రావి

మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుడివాడ : ఆకాల వర్షానికి రైతులు వరి పొలాలు దెబ్బతిని అనేక ఇబ్బందులు పడుతుంటే ఎంఎల్ఎ కొడాలి నాని పట్టించుకోకపోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గుడివాడ నియోజవర్గంలోని నందివాడ, రూరల్ మండలం, గుడ్లవల్లేరు మండలంలో అకాల వర్షాలకు 40వేల ఏకారాలు నీట మునిగిపోయన్నారు. జిల్లా కలెక్టర్ నేడు కాల్వల పనులు వెంటనే పూర్తిచేయాలని కోరడం చూస్తుంటే హస్యస్పందంగా ఉందన్నారు. మే నెలలోనే కాల్వలు, మేజర్ డ్రైనుల్లు, సీల్ట్‌ల తొలగింపు చేయకుండ నేడు కలెక్టర్ హడవుడి చేయాడం ఎమిటని ప్రశ్నించారు. గతంలో కాల్వల పనుల కోసం వేసిన టైండర్లను రద్దు చేసి మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి కొడాలి నానిలు కమిషన్ల కోసం నూతనంగా టైండర్లు పిలవడం వల్ల రైతులు నష్టపోయారన్నారు. గుడివాడ నియోజవర్గంలో 40వేల ఏకరాల రైతులకు వెంటనే నష్టపరిహారం రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గరావు, పొట్లూరి వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాల పరిశీలన

ప్రజాశక్తి.చల్లపల్లి : విపత్తుల సమయాల్లో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు తాడేపల్లి ప్యాలెస్ ను వీడి ముఖ్యమంత్రి బయటకు రావాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సూచించారు. చల్లపల్లి మండలం పాతమాజేరు, మోపిదేవి మండలం వెంకటాపురం గ్రామాల్లో ముంపుబారిన పంటపొలాలను శుక్రవారం ఉదయం రైతులతో కలిసి బుద్ధప్రసాద్ పరిశీలించారు. జలాశయాలను తలపించేలా ఉన్న పొలాలను, దెబ్బతిన్న వరినారును, వెదవేసిన పరిపైరును పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఓగ్ని తుఫాన్ తో పోల్చిచూస్తే కొద్దిపాటి వర్షానికే ఏర్పడిన ముంపు సమస్యకు ప్రభుత్వ అసమర్ధతే కారణమని మండిపడ్డారు. వర్షాలకు ముందు చేయాల్సిన పనులు గ్రామాల్లో తాము పర్యటనలు చేసి వచ్చిన తర్వాత చేస్తున్నారన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండల పార్టీ తెలుగుదేశం మోర్ల రాంబాబు, మాజీ అధ్యక్షులు నిడమానూరి,దిలీప్ పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే పంటలకు నష్టం : రాము

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతాంగం నేడు తీవ్రంగా నష్టపోయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. మండలంలోని సింగలూరు గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఆ గ్రామ రైతులు తమ సమస్యలపై రాముకు విన్నవించుకోగ ఆయన వెంటనే స్పందించి ప్రోక్లైనర్ ఏర్పాటు చేసి డ్రైన్ పూడికతీత పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. గుడ్లవల్లేరు పంచాయతీ పక్కనుండి సింగలూరు వెళ్లే డ్రైన్లో పూడికి తీత పనులను రెండు కిలోమీటర్లు దూరం వరకు ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు.

వరద బాధితులకు ఆపన్నహస్తం

వత్సవాయిలో డ్రైవర్లకు ఆహారం ఇస్తున్న సామినేని ఉదయభాను

కంచికచర్లలో బాధితులకు ఆహారం పెడుతున్న దాతలు

ప్రజాశక్తి - కంచికచర్ల : మునేరు వరద ఉధతికి జాతీయ రహదారిపై నిలిచిపోయిన లారీల డ్రైవర్లకు, ఇతర ప్రయాణికులకు కంచికచర్లకు శ్రీ వెంకటేశ్వర స్వామి లారీ సర్వీస్ అధినేత, లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నంబూరు నరశింహారావు (పెదబాబు) అల్పాహారంతో అన్నదానం చేశారు. హైదరాబాద్ వైపు వెళ్ళే లారీలు, ఇతర వాహనాలను పోలీసులు కంచికచర్ల మండలం పేరకలపాడు అడ్డరోడ్డు జాతీయ రహదారి పక్కన ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. దీంతో నిలిచి పోయిన లారీల డ్రైవర్ల, క్లీనర్లు, ఇతర వాహనదారులు 200 మందికి శ్రీ వెంకటేశ్వర స్వామి లారీ సర్వీస్ అధినేత నంబూరు పెదబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం వసతి ఏర్పాటు చేశారు. తహశీల్దార్ పి.శంకరరావు, డిప్యూటీ తహశీల్దార్ నాగులు మీరా, లారీ యజమానులు బండారు వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు. జనసేన ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు తోట ఓంకార్, సతీష్, అజయ్ డ్రైవర్లకు అల్పాహారం అందజేశారు.

వత్సవాయి : ఎగువ ప్రాంతం నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహానికి ఐతవరం జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభిం చాయి.. ఎటూ వెళ్లలేని దిక్కుతోచని స్థితిలో ఉన్న వాహన దారులకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను ఆపన్నహస్తం అందిం చారు. వత్స వాయి మండలం భీమవరం టోల్ ప్లాజా వద్ద నిస్సహాయ స్థితిలో రహదారులపై నిలిచిపోయిన వాహన డ్రైవర్లకు ఆహారాన్ని, తాగునీటిని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

జగ్గయ్యపేట: ఎగువ ప్రాంతం నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహానికి జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించాయి ఎటు వెళ్లలేని దిక్కుతోచని స్థితిలో రోడ్డు ప్రక్కన చిల్లకల్లు టోల్గేట్ వద్ద నుండి గరికపాడు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్ వరకు వాహనాలు నిలుపుదల చేసుకొని ఉన్న వాహనదారులకు శుక్రవారం టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ ఆహారాన్ని (భోజనాలు), త్రాగునీటిని అందజేశారు. ఈ సందర్భంగా వాహనదారులు తాతయ్య కి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావూరి విశ్వనాథం, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కారుపాటి డేవిడ్, మల్లె బోయిన జ్వాలా, డోగుపర్తి నాగభూషణం, నాయిని రజిని, కారుపాటి వినోద్, మాడుగుల విజయ్, నాయిని శ్రీను, షేక్ ఇంతియాజ్, ఈమని చిట్టి, నాగులుమీర, వేణు, శేఖర్, షేక్ రహంతుల్లా, గాలం లక్ష్మణ్, షేక్ సలాం పాల్గొన్నారు.

ఐతవరం వద్ద బాధితులకు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆపన్నహస్తం అందించారు. నిస్సహాయ

జగ్గయ్యపేటలో ఆహారం ఇస్తున్న సామినేని ఉదయభాను

పెనుగంచి ప్రోలులో...

స్థితిలో రహదారులపై నిలిచిపోయిన వాహన డ్రైవర్లకు ఆహారాన్ని, తాగునీటిని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

స్తంభించిన రాకపోకలు... ఇబ్బందుల్లో బాధితులు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గటంతో శుక్రవారం మునేరు వరద ఉధతి తగ్గుముఖం పట్టింది. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం లేకపోవటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గురువారం సాయంత్రం నుండి వైరా, కట్టెలేరు, మునేరు వరద ప్రవాహం పెరగటంతో మునేరు పొంగి నందిగామ మండలం ఐతవరం వద్ద వరద ప్రవాహం జాతీయ రహదారిపై ప్రవహించింది. దీంతో అప్రమత్తమైన రెవిన్యూ, పోలీస్ అధికారులు విజయవాడ – హైదరాబాద్ రహదారిపై వాహనాలను ఎక్కడికక్కడ నిలిపి వేసిన విషయం తెలిసిందే. గురువారం రాత్రి కీసర బ్రిడ్జి వద్ద మునేరు వరద 1.92 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహించింది. మునేరు వరద కంచికచర్ల మండలం మోగులూరు సమీపంలో కష్ణానదిలో చేరింది. గురువారం సాయంత్రం నుండి శుక్రవారం వరకు రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం నిద్రాహారాలు మాని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకున్నారు. మునేరు వరద ప్రవాహం జాతీయ రహదారిపై చేయటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి కీసర నుండి కంచికచర్ల వరకు రోడ్డు పక్కన నిలిపివేశారు. శుక్రవారం ఉదయం మునేరు వరద కొద్దిగా తగ్గుముఖం పట్టింది. సాయంత్రానికి వరద ప్రవాహం 1.70 లక్షల క్యూసెక్కులకు తగ్గింది. మునేరు వరద ప్రవాహం వల్ల మండలంలోని కీసర నుండి గండేపల్లి వైపు, కీసర నుండి పెండ్యాల వైపు వెళ్ళే రోడ్డులో వాగులు పొంగి రోడ్డు వరద ప్రవాహించింది. ఈ రెండు గ్రామాలకు గురువారం సాయంత్రం నుండి రాక పోకలు నిలిచిపోయాయి. శుక్రవారం సాయంత్రం వాగులో వరద తగ్గటంతో రాకపోకలు కొనసాగాయి. విజయవాడ కమీషనర్ కాంతిరాణా టాటా ఆదేశాల మేరకు డీసిపి, నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ సిబ్బందితో పాటు, నందిగామ ఆర్డీవో రవీంద్ర బాబు, తహశీల్దార్ పి.శంకరరావు, డిప్యూటీ తహశీల్దార్ షేక్ నాగులు మీరా, ఎంపీడీవో కె.బాల శంకరరావు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షించారు. రోడ్డుపై నిలిచిపోయిన వాహనాల డ్రైవర్లకు దాతలు, అల్పాహారం, భోజన వసతి ఏర్పాటు చేశారు...

నీట మునిగిన వరి నారుమళ్లు...

ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు మునేరు పరదతో ఆయా నాగులకు వరద ఉధతి పెరగటంతో మండల పరిధిలో మెట్ట, మాగాణి పంటలు నీట మునిగాయి. మునేరుకు సుమారు 2 లక్షలు క్యూసెక్కుల వరద రావటంతో కీసర, గండేపల్లి, పెండ్యాల, వేములపల్లి, అమరవరం గ్రామాల పరిధిలో వరి నారుమళ్ళు పూర్తిగా నీట మునిగాయి. ప్రత్తి పంటకు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లినట్టు రైతులు వాపోతున్నారు. అలాగే భారీ వర్షాలకు ఏనుగు గడ్డ వాగు, లక్ష్మయ్య వాగు, నక్కలవాగు పొంగి పంట పొలాలు నీట మునిగాయని రైతులు అంటున్నారు.

నందిగామ : నంది గామ పట్టణంలోని వరద బాధితులకు అండగా ఉంటా మని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొ న్నారు. నందిగామ పట్టణంలోని రైతుపేట డౌన్‌లో వరద ముంపు ప్రాంతాల్లో నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు. వరద బాధితులకు అండగా ఉంటామని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరాం, ఎఇ ఫణి శ్రీనివాస్, ప్రభుత్వాసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉందని, పై నుండి వస్తున్న వరద ప్రవాహంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. జాతీయ రహదారిపై ఆగి ఉన్న వాహనదారులకు, ప్రయాణికులకు అల్పాహారం, వాటర్ బాటిళ్లు, వారికి అవసరమైనవి ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

పలు వార్డులలో శుక్రవారం ముంపునకు గురైన ప్రాంతాలను, నందిగామ టౌన్ 1,7,8 వార్డులలో, నందిగామ మండలం అంబారుపేట, ఐతవరం హైవే ప్రాంతాన్ని స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

నందిగామ పల్లగిరి వద్ద మునేటిలో చిక్కుకున్న బాధితులను ఎన్.డీ.ఆర్.ఎఫ్ సిబ్బంది రక్షించారు. ఉదయం తెల్లవారు జాము నుంచి అక్కడే ఉండి సహాయక చర్యలను ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు పర్యవేక్షించారు. తమ ప్రాణాలను రక్షించిన ఆర్డిఎఫ్ సిబ్బందికి రుణపడి ఉంటామని బాధితులు భావోద్వేగంతో కతజ్ఞతలు తెలిపారు. మొన్నటి నుంచి వరద ప్రవాహ ప్రాంతాల్లో బాధితులను రక్షిస్తూ నిర్విరామ సేవలు అందించారు. సిబ్బందికి అభినందనలు తెలిపి ఆర్డీవో రవీంద్ర, ఎంఎల్ఎ జగన్ మోహన్ రావు శాలువాతో సత్కరించారు.

శుక్రవారం సాయంత్రం నాటికి కూడా మాగాణి పంట పొలాలు వరద నీటిలోనే మునిగి ఉన్నాయి. మున్నేరు ఆయకట్టు పరిధిలోని సుమారు 16 వేల హెక్టార్లు సాగు విస్తీర్ణంలో 10,000 ఎక్తార్లు పైగా మాగాణి సాగు 6000 హెక్టార్లు మెట్ట సాగు ఉంది. నాలుగు రోజులుగా పంట పొలాలు మున్నేరులోనే నానుతుండటంతో తీవ్ర నష్టం వాటిల్లినట్టు మున్నేరు రాయికట్టు రైతాంగం గగ్గోలు పెడుతుంది. ఎకరానికి లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు మున్నేటి వరద ఉధతికి నేటమంపుకు గురైన రియల్ ఎస్టేట్ వెంచర్స్ శుక్రవారం కూడా వరద నీటిలోనే నానుతున్నాయి. ఈ రియల్ ఎస్టేట్ ప్లాట్లో ఇల్లు నిర్మించు కొని ఉంటున్న ప్రజలను అధికారుల బృందం గురువారం రాత్రి ట్రాక్టర్ ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

పెనుగంచిప్రోలు: వరద బాధిత కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని మండల సిఐటియు కార్యదర్శి దారా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వరద ముంపు ప్రాంతాలను శుక్రవారం సిపిఎం నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు, వరదలకు మున్నేరు వెంబడి నివాసం ఉంటున్న కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. తక్షణమే వారిని ఆదుకోవాలని బాధిత కుటుంబాలకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారుల దుకాణంలోకి వరద నీరు వచ్చి చేరడంతో దుకాణంలో వున్న పలు సామాన్లు వరదలో కొట్టుకు పోయాయిని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబు, కొండలు, దనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు లోతట్టు ప్రాంతాల్లో పలు కాలనీలో వరద నీరు చేరడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను శుక్రవారం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు సమకూరేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జెడ్పీటీసీ నాగమణి ఎంపీపీ గాంధీ తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి ఎంపీడీవో ప్రసాదరావు నేతలు పాల్గొన్నారు.

దాదాపు నాలుగు అడుగుల ఎత్తు ప్రవాహానికి పెద్ద పెద్ద వృక్షాలు, చెత్త కాజ్ వేకు పెద్ద ఎత్తున అడ్డుగా నిలిచిపోయాయి... శుక్రవారం ఉదయం గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్ సా మినేని ఉదయభాను ఆదేశాలతో గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు తరలివచ్చి మున్నేరు కాజ్ వే పై ఉన్న చెట్లను చెత్తను స్వచ్ఛందంగా తరలించారు..గ్రామపంచాయతీ కార్యదర్శి గొర్రెపాటి శ్యామ్ కుమార్, గ్రామ సచివాలయం కార్యదర్శి రామకష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది,, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ఏఎస్ఐ శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలో 24వ వార్డు మిట్టగూడెంలో యానాదులు, కాలనీలో కాలనీవాసులు నివాసముంటున్న ఇళ్లలోకి నీరు చేరడంతో వారు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ స్థానిక తెదేపా నేతలతో కలిసి కాలనీలో పర్యటించి బాధితులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని అక్కడ ఉన్నటువంటి చిన్నపిల్లలకి బిస్కెట్‌లు, పాలు ప్యాకెట్లను అందజేశారు. రేపు ఉదయం వారికి కావలసినటువంటి ఆహార పదార్థాలను టిఫిన్, మధ్యాహ్నం భోజనాలను అందజేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఏవైనా అవసరాలుంటే అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి చిన్న, గుంజ ఏడుకొండలు, ముళ్ళపూడి అప్పారావుపాల్గొన్నారు.

జగ్గయ్యపేట నుండి కే అగ్రహారం మధ్యగల పాలేరు ఉదతంగా ప్రవహిస్తూ రోడ్డుపై వరద నీరు రావడంతో రాకపోకలను రద్దు చేశారు. బూదవాడ, రెడ్యానాయక్ తండ గ్రామాల మధ్య గల బిడ్జ్ పై నుండి వరద నీరు ప్రవహించడంలో రాకపోకలు స్తంభించాయి. తెలంగాణలో భారీ వర్షాలకు పాలేరు ఉదతంగా ప్రవహిస్తుంది. పాలేరు పరివాహక ప్రాంత గ్రామాలైన గరికపాడు, బలుసుపాడు, అన్నవరం, బుధవాడ గ్రామాల ప్రజలను పోలీసులు, రెవిన్యూ అధికారులు అప్రమత్తం చేశారు.

ప్రజాశక్తి వత్సవాయి : జియంఆర్ సంస్థ వారు ఆగిన లారీ డ్రైవర్లకు చపాతి, పులిహోర పంపిణీ, యన్.టి.ఆర్ జిల్లా వత్సవాయి మండలంలో మున్నేరు వాగు వానకి వరద పొంగిపొర్లటంతో కీసర బ్రిడ్జీ పైకి వరద ఉధతి పెరగడంతో విజయవాడ నుండి హైదరాబాద్‌కి వెళ్ళే నేషనల్ హైవే 65పై వాహనాల రాకపోకలను ప్రభుత్వం నిలుపుదల చేసింది. దీనితో దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఆగిపోవడంతో డ్రైవర్లు, క్లీనర్లు పలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. దీన్ని గమనించిన వత్సవాయి మండల భీమవరం వద్ద గల జియంఆర్ టోల్ గేట్ సంస్థ తరుపున సిబ్బంది మధ్యాహ్నం రోటి, చపాతి, పులిహెూర, తాగునీరు ఉచితంగా సుమారు 700 మందికి ఆగిన వాహనాల డ్రైవర్లకు, క్లీనర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో జియంఆర్, రాజేందర్, ఫైనాన్స్ మేనేజర్ వి ఆదిశేషు, సైట్ ఇంజనీర్ జి.మహేష్, నేషనల్ హైవే ఆపరేషన్స్ యం రాఘవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: మునేరుప్రాంతంలో నివసిస్తున్న వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలను గురువారం రాత్రి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పరామర్శించారు. వరద బాధితులను వారి వారి నివాస గృహం వద్దకు వెళ్లి మాట్లాడారు. బాధిత కుటుంబాలకు టిడిపి అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఏర్పాటు చేసిన భోజన వసతిని బాధితులకు ఆయన పంపిణీ చేశారు.

పెనుంచిప్రోలు : **రెండు రోజులు క్రితం మున్నేరు అవతలి వైపునకు మేకలను మేపేందుకు మండలంలోని వెంగనాయకునిపాలెం గ్రామానికి చెందిన చేతుల వెంకటేశ్వర్లు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే సమయానికి వరద పెరుగుతుండటంతో పాటు మున్నేరు అవతల వాగు కూడా రావడంతో వెంకటేశ్వర్లు మధ్యలో చిక్కుకుపోయాడు. విషయం కాస్త ఆలస్యంగా తెలిసిన వెంటనే ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను జిల్లా కలెక్టర్ డిల్లీరావుతో మాట్లాడి స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేశారు. మునేరులో చిక్కుకుపోయిన వెంకటేశ్వర్లుతో గత రాత్రి స్వయంగా ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. శుక్రవారం ఉదయం క్షేమంగా ఎన్‌డిఆర్ఎఫ్ బందాలు వెంకటేశ్వర్లతో పాటు మేకలను ఒడ్డుకు చేర్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, బాధిత కుటుంబాలు ప్రభుత్వవిప్ ఉదయభానును, ప్రత్యేక బృందాలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.**

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
శనివారం 29 జులై 2023

31న మిడ్ డే మీల్స్ వర్కర్ల ధర్నాను జయప్రదం చేయండి

పామర్రు : స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం భోజన కార్మికుల మండల విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ గంగాధర్ ప్రసాద్ మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పేరుతో ఇస్తున్న మెనూ చార్జీలకు సంబంధం లేకుండా రోజుకో ఐటెం పేరుతో ప్రభుత్వం మేను తయారుచేసి, వర్కర్లపై భారాన్ని మోపింది. ఒక ప్రక్క పనిభారం, మరో ప్రక్క ధరల భారంతో, పెరగని వేతనాలు, మేను చార్జీలతో కార్మికులు పథకం నిర్వహించడం కష్టసాధ్యంగా మారింది. స్వచ్ఛంద సంస్థలకు ఈ పథకాన్ని అప్పగించరాదని, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ప్రాంతాలలో వాటిని రద్దు చేయాలని, బడ్జెట్ పెంచాలని, కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం జూలై 31న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మెనూ చార్జీలు 20 రూపాయలకు పెంచాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలని, 12 నెలలకు వేతనం చెల్లించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, యూనిఫారం ఇవ్వాలని, రాగిజావ తయారు చేయడానికి వంట పాత్రలు, గ్యాస్, స్టవ్ గ్యాస్ ప్రభుత్వం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కే విజయలక్ష్మి ,జి నిర్మల, ఎస్కే రహీమున్నీసా, శ్రీదేవి,సిఐటియు మండల అధ్యక్షులు ఐ రాజు.మరియు కార్మికులు పాల్గొన్నారు.

కార్తీక్‌కు జర్నలిజంలో డాక్టరేట్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ప్రింట్ మీడియాలో ప్రభావవంతమైన విజువల్ కమ్యునికేషన్ కార్టూన్ అనే అంశం పై చేసిన పరిశోధనకు గున్నా కార్తీక్ డాక్టరేట్ సాధించాడు. కృష్ణా యూనివర్శిటీ లో శుక్రవారం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమని కార్తిక్ కి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ సహాయ ఆచార్యులు డా. తాడి విజయలక్ష్మి పర్యవేక్షణలో పరిశోధన పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య సూర్యచంద్రరావు ,రిజిస్ట్రార్ రామిరెడ్డి పరిశోధన విభాగం డైరెక్టర్ డా. ఎన్ ఉషా, పరీక్షల విభాగం నియంత్రణ అధికారి డా. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

30న సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గన్నవరం : మోడీ దుష్ట పాలన నుండి రైతులను శ్రామికులను కాపాడాలని ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే కార్మిక, కర్షక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన పోస్టర్లను శుక్రవారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కైలే ఏసుదాసు మాట్లాడుతూ.. లక్షలాదిమంది కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికుల హక్కులను ప్రయోజనాలను కాలరాసేందుకు మోడీ ప్రయత్నిస్తున్నాడని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం జరుగుతుందన్నారు. రాష్ట్ర సదస్సుకు రైతులు కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సూరగాని సాంబశివరావు, కే. వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, తాతబ్బాయి, మిరప నాగేశ్వరరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-బంటుమిల్లి :** స్థానిక గుండా బత్తుల ఆంజనేయులు కార్యాలయంలో కార్మిక, కర్షక రాష్ట్ర సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంటలన్నింటికీ ప్రొఫెసర్ స్వామినాథన్ సిఫార్సు ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి, చట్టబద్ధత చేసి ప్రభుత్వ ప్రభుత్వం కొనుగోలు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని, రైతుల పంట రుణాలు బకాయిలను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 30వ తేదీన విజయవాడలో చేస్తున్న ఈ సదస్సు జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సిఐటియు నాయకురాలు పరుచూరి ధనశ్రీ, సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు, సమ్మెట నాంచారయ్య, కొల్లా విశ్వ నాదం ,రైతు నాయకులు కూనసాని చిన్న, రైతులు వీరంకి సుబ్రహ్మణ్యం బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ పాల్గొన్నారు.

గన్నవరంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



బంటుమిల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

దొంగల హల్‌చల్‌తో భయాందోళనలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బందరులో చెడ్డి గాంగ్ హల్చల్ అంటూ శుక్రవారం తెల్లవారేసరికి వార్త సోషల్ మీడియాలో దావణంలా వ్యాపించింది. దీనికి తోడు వాలంటీర్లు తమ గ్రూపుల్లో చెడ్డి గ్యాంగు వార్తను ఫార్వడ్ చేయటంతో వార్తపై మరింత ఉత్కంఠ నెలకొంది. దీంతో నగరంలో అలజడి మొదలైంది. నగర వాసులు భయాందోళనలో చెందారు. గత రెండు రోజులు క్రితమే దుండగులు స్థానిక జవ్వారు పేటలో ప్రముఖ మహిళా డాక్టర్ మాచర్ల రాధను హత్య చేసి బంగారం దోచుకెళ్ళిన ఉదంతం మరవకముందే నగరంలో ప్రముఖ రియల్టర్ మిరియాల రామకష్ణ ఇంట్లోకి అగంతకులు ప్రవేశించే యత్నం చేసారంటూ వచ్చిన వార్తలతో నగరవాసులు భయాందోళనలు చెందుతున్నారు. పోలీసుల నిఘా వ్యవస్థ, పని తీరుపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు రోజులుగా మహిళా డాక్టర్ హత్యపై దర్యాప్తు కొనసాగుతుండగా కొత్తగా చెడ్డి గ్యాంగ్ అంటూ వస్తున్న వార్తలతో ఏ నిమిషంలో ఏమి జరుగుతుందోనన్న పరిస్థితి నగరంలో నెలకొని ఉందని స్థానికులు అంటున్నారు. ప్రజా భద్రత కోసం ఉన్న పోలీస్ శాఖ దాని ఆధీనంలోని ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ వ్యవస్థలు ఇప్పుడు జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు కార్యకలపాలు, సంబంధిత వ్యక్తుల కదలికలపై నజర్ వేయడంతో జిల్లాలో అసాంఘీక కార్యకలపాలతో పాటు, నిషేధిత దందాలు, అగంతకులు, దుండగుల కార్యకలపాలు పెచ్చుమీరుతున్నాయని ప్రజలు అంటున్నారు.

దొంగలు హల్చల్: స్థానిక ఆర్.పేటలోని ప్రముఖ రియల్టర్ మిరియాల రామకష్ణ ఇంటిలోకి గురువారం రాత్రి ఆయుధాలు కలిగిన ఇద్దరు అగంతకులు చొరబడే ప్రయత్నం చేశారని, అయితే రామకష్ణ కుమారుడు రాగస్వాంత్ ప్రతిఘటించడంతో ఆగంతకులు పారిపోయినట్లు చెబుతున్నారు. వెంటనే రామకష్ణ కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వివరాలు సేకరించిన పోలీసులు దొంగలను గుర్తించే పనిలో ఉన్నారు.

వివరాలు అందిస్తున్న రాగస్వాంత్

చెడ్డీ గ్యాంగ్ అని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు
ఆర్‌పేట సిఐ రవి కుమార్

మచిలీపట్నంలోని అన్ని సిసి ఫుటేజ్‌లను పరిశీలించడం జరిగిందని, స్థానికంగా ఎటువంటి చెడ్డి గ్యాంగ్ కదలికలు లేవనిఆర్‌పేట సిఐ రవి కుమార్ స్పష్టం చేశారు. మూడు రోజుల క్రితం జరిగిన హత్యకు జరిగిన ఘటనకు సంబంధాలు ఉన్నట్లు ఉహాజనిత కథనాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. సజావుగా సాగుతున్న మహిళా డాక్టర్ హత్య దర్యాప్తును దారి మళ్ళించే ప్రయత్నాలు చేయవద్దన్నారు.

ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

మధుసూదనరావు పోరాట పటిమను

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మధుసూదన్ రావు పోరాటా పటిమను ప్రతి నాయకుడు, కార్యకర్త స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సిపిఎం కష్ణా జిల్లా కార్యదర్శి వై నరసింహారావు పిలుపునిచ్చారు. మధుసూదన్‌రావు 31 వర్ధంతిని సిపిఎం కార్యాల యంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సి హెచ్.రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ మధుసూదనరావు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే అనేక ప్రజా సంఘాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తామంతా విద్యార్థి దశనుండే ఆయన నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నమన్నారు. గొప్ప లక్షణాలు ఉన్న పోరాట పటిమ ఉన్న నాయకుడు మధుసూదన్ రావు అని ఆయన పోరాటపటిమను పార్టీ నాయకులు కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లిన నాడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని సూచించారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.దనుంజయరావు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత, ధైర్యం, కలిగిన వ్యక్తి మధుసూదనరావు అని కొనియాడారు. ఈ సభలో బి హెచ్ వి ఎల్ రాధాకష్ణ,, ఎస్ శర్మ,,జి కిషోర్ కుమార్, టి చంద్రపాల్, వి శ్రీధర్, పార్టీ పట్టణ కార్యదర్శి బి.సుబ్రమణ్యం,సీనియర్ నాయకులు కొడాలి శర్మ, పార్టీ కమిటీ సభ్యులు పి లక్ష్మి ఏ. రమాదేవి, ఎండి.యునస్, సిఐటియు నాయకులు సిహెచ్ జయరావు, వివి రమణ, గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకుల దుర్గారావు, లక్ష్మయ్య, డి సత్యనారాయణ, కే అంబా ప్రసాద్ ,ఈడే రామారావు, తదితరులు పాల్గొన్నారు.తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మధుసూదన్ రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వై.నరసింహారావు, తదితరులు

త్వరలో మోపిదేవి పోలీస్ స్టేషన్ ప్రారంభం : ఎస్‌పి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మోపిదేవిలో బస్టాండ్ పక్కన ఆధు నాతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్లో ఆగస్టు మూడో వారంలో ప్రారంభిస్తామని కష్ణా జిల్లా ఎస్పీ పి జాషువా తెలిపారు. శుక్రవారం ఆయన మోపిదేవికి విచ్చేసి పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. కోటి 40 లక్షలతో అన్ని అంకులతో అధునా తనంగా నిర్మించారు. పోలీస్ స్టేషన్ తో పాటు పర్యాటకులు భక్తుల సౌకర్యార్థం టూరిజం అవుట్ పోస్ట్ టెంపుల్ అవుట్ పోస్ట్ కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. స్టేషన్ సిబ్బందిని పెంచి త్వరలో డిజిపి చేతుల మీదుగా ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తామని ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళీధర్, సిఐలు బిబి రవికుమార్, జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల పులిగడ్డ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన చెన్ను నాగేంద్రం కుటుంబానికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు రూ. 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కొబ్బరి బోండాలు అమ్ముకొని జీవనం సాగించే నాగేంద్రం పూరిల్లు దగ్ధం కావడంతో విషయం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ నాయుడు శుక్రవారం ఆ కుటుంబ వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటే బాధితులకు కొంత అవసరమను కలుగుతుందని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, పులిగడ్డ మాజీ సర్పంచ్ దాసి ఆజి బాబు, ప్రేమాల శ్రీనివాసరావు పాల్గొన్నారు

వెండి పతకం సాధించడంపట్ల హర్షం

ప్రజాశక్తి-గుడివాడ : ఇటివల విజయ నగరంలో జరిగిన అల్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్టేడియం కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరవరావు పాల్గొని వెండి పతకం సాధించడం అభినందనీయమని ఎన్‌టిఆర్ కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బోగ్గవరపు తిరపతయ్య, కిలారపు రంగబాబు, దొప్పలపూడి రవికుమార్, నెరుసు శేషగిరిరావు, వల్లభనేని లక్ష్మీకృష్ణప్రసాద్, చింతా రఘబాబు, మేనేజర్ సత్యనారయణ పాల్గొన్నారు.

కోచ్‌ను అభినందిస్తున్న స్టేడియం కమిటి సభ్యులు

పథకాల సమాచారం, వివరాలను తప్పకుండా ప్రచురించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బిసి. కార్పొరేషన్ ద్వారా కష్ణా జిల్లాలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి సమాచార బోర్డులను, లబ్దిదారుల వివరాలను తప్పక ప్రదర్శించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం కార్య నిర్వాహక సంచాలకులు ఏ.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఈడి నగరంలోని 4 ,6,8,9,వ డివిజన్ల లోని సచివాల యలను సందర్శించారు. వాటి పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కు సంబందించి సమాచార బోర్డులను మరియు లబ్దిదారుల వివరాల ప్రదర్శనను పరిశీలించారు. కొన్ని సచివాలయల్లో పూర్తి స్థాయిలో సమాచారం లేక పోవటంతో వెంటనే ఏర్పాటు చేయలని సంబందిత వెల్ఫేర్ సెక్రెటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పోరేటర్ రాసంశెట్టి వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

జంపాన నాగేశ్వరరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు తదితరులు

సిపిఎం సీనియర్ నాయకులు జంపాన నాగేశ్వరరావు మృతి

కంకిపాడు

సిపిఎం సీనియర్ నాయకులు జంపాన నాగేశ్వరరావు (74) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామంలోని స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు రెండేళ్ల క్రితమే మరణించారు. జంపాన నాగేశ్వరరావు సిపిఎం కంకిపాడు డివిజన్ కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం నేతగా, గొప్ప కళాకారుడిగా కంకిపాడు ప్రాంత ప్రజలకు సుపరిచితులు. కంకిపాడు ప్రాంతంలో, ఉప్పులూరు గ్రామంలో అనేక పోరాటాలకు నేతృత్వం వహించారు. పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనేవారు.

సిపిఎం జిల్లా నేత ఆర్.రఘు తదితరుల నివాళి

జంపాన నాగేశ్వరరావు భౌతికకాయంపై సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరనిలోటని రఘు పేర్కొన్నారు. కుటుంబం మొత్తాన్ని పార్టీవైపు నిలబెట్టారన్నారు. ఆయన స్ఫూర్తితో ఉప్పులూరు గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. నాగేశ్వరరావుకు నివాళులర్పించిన వారిలో ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా అధ్యక్షులు కె.శివ నాగేంద్ర, సిపిఐ నాయకులు మెరుగు విజయకుమార్, కాంగ్రెస్ నాయకులు అన్నే పద్మనాభరావు, టిడిపి నాయకులు చలసాని బుజ్జులు, అన్నె ధనరామ కోటేశ్వరరావు, పడవల మధుసూదనరావు, సిఐటియు నాయకులు పి.నాగేశ్వరరావు, బి.రాజేష్, ఐద్వా మండల అధ్యక్షులు జి.కుమారి, యు.త్రిమూర్తులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.ఖాసీం, జి.జయలక్ష్మి, వి.మరియ దాసు, వై.జోజి, కె.నాంచారయ్య, సిహెచ్.వి.రెడ్డయ్య, స్థానిక నాయకులు ఎం.చంటిబాబు, కె.మురళి తదితరులు ఉన్నారు.

బి.ఆర్.తులసీరావు, వై.కేశవరావు సంతాపం

సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, ఎంబి విజ్ఞాన కేంద్రం ఇన్చార్జి బి.ఆర్.తులసీరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు తదితరులు జంపాన నాగేశ్వరరావు మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీ విస్తరణకు నాగేశ్వరరావు చేసిన కృషిని కొనియాడారు. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పార్టీ గ్రామ కార్యదర్శిగా, డివిజన్ నేతగా ఎంతో ధైర్యంతో ఉద్యమాలకు నేతృత్వం వహించారని కొనియాడారు.

రేపు "ఏకరూప పౌర స్మృతి - భారత సమాఖ్య సంస్కృతిపై దాడి"పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ

సంగమం, విజయవాడ సమాలోచన ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ సాయంత్రం 6 గంటలకు "ఏకరూప పౌర స్మృతి – భారత సమాఖ్య సంస్కృతిపై దాడి" అన్న అంశంపై సదస్సు జరుగుతుందని సంగమం కన్వీనర్ డాక్టర్ ఎస్.ఆర్.పరిమి, విజయవాడ సమాలోచన కో ఆర్డినేటర్ జి.విజయ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ రాఘవయ్యపార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం మూడో అంతస్తులో జరిగే ఈ సదస్సులో ముఖ్య వక్తగా మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్.శర్మ పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

'తూర్పు' సమీక్షలో జిల్లా ఇన్చార్జి మంత్రి తానేటి

ప్రజాశక్తి - విజయవాడ : తూర్పు నియోజకవర్గ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ, జిల్లా ఇన్చార్జి మంత్రి డా. తానేటి వనిత అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె అధ్యక్షతన తూర్పు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీలో ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు, జిల్లా కలెక్టర్ , శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రతీ నియోజకవర్గంలో స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని, పరిష్కారం కాని వాటిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు పరిష్కారం చూపి నిధులు

అవసరమయ్యే పనులకు అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గానికి సంబంధించి టిడ్కో గృహాల మంజూరు, జగనన్న కాలనీ గృహ నిర్మాణాల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంతో కష్టా నదికి పూర్తిస్థాయిలో వరద నీరు వచ్చినప్పటికీ కరకట్ట ప్రాంత ప్రజలు ముంపు నుండి రక్షణ పొందుతారన్నారు. తూర్పు నియోజకవర్గంలోని పేద ప్రజలకు రాజధాని నడిబొడ్డున జగనన్న లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు కేటాయించి గృహాలను నిర్మిస్తామని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఎస్ డిల్లీరావు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, నగరపాలకసంస్థ అదనపు కమిషనర్లు శ్యామల, సత్యవతి అధికారులు ఉన్నారు.

సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన యుఎన్ఐడిఒ బృందం

ప్రజాశక్తి - విజయవాడ : ఢిల్లీ నుంచి వచ్చిన యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యుఎన్ఐడిఒ) బృందం సర్కిల్–3లోని 15, 16 డివిజన్లపరిధిలో ఉన్న సూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను శుక్రవారం పరిశీలించింది. రామలింగేశ్వరనగర్ 20 ఎంఎల్‌డి సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పునరుద్ధరణ, అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో సమావేశమైంది. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి రూ.135 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈసమావేశంలో సీనియర్ టెక్నికల్ నిపుణులు డాక్టర్ నంద్ పాల్ సింగ్, అర్బన్ టెక్నాలజీ, ఇన్వెస్ట్‌మెంట్ స్పెషలిస్ట్ రమణ రావు పాల్గొన్నారు.

2న ఎఫ్‌సిఐ ద్వారా గోధుమలు, బియ్యం వేలం

ప్రజాశక్తి - విజయవాడ : దేశవ్యాప్తంగా గోధుమలు, గోధుమ పిండి, బియ్యం రిటైల్ ధరల స్థిరీకరణకు ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (డొమెస్టిక్) ద్వారా బహిరంగ మార్కెట్లోకి గోధుమలు, బియ్యాన్ని విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 2వ తేదీన అమరావతిలోని ఎఫ్‌సిఐ ప్రాంతీయ కార్యాలయంలో జరిగే ఈ వేలంలో ఒఎంఎస్ఎస్ (డి) కింద 1000 టన్నుల గోధుమలు, 7 వేల టన్నుల బియ్యాన్ని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదానికి ఇఎండి మొత్తాన్ని ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా జనరల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, అమరావతి వారి బ్యాంకు ఖాతాకు ఈనెల 31వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు జమ చేయాలని కోరారు. ఆసక్తి ఉన్న పిండి మిల్లర్లు, గోధుమ పిండి ప్రాసెసర్లు, గోధుమ ఉత్పత్తుల తయారీదారులు www.valuejunction.in/fciలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మంత్రి అప్పలరాజుకు అభినందనలు

ఫిషర్‌మెన్ సొసైటీ జిల్లా డైరెక్టర్ కాశి

విజయవాడ : మత్స్యకారుల సంక్షేమం కోసం మంత్రి సీదిరి అప్పలరాజు విశేష కృషి చేస్తున్నారని కృష్ణా జిల్లా మత్స్యకార సొసైటీ డైరెక్టర్ నడకుదిటి కాశి అన్నారు. విజయవాడ సీ ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా శుక్రవారం ఏ కన్వెన్షన్ సెంటర్లో మంత్రిని కలిసి సత్కరించారు. దీనివల్ల చేపల, రొయ్యల వినియోగంపై నగరవాసులకు అవగాహన వస్తుందని తెలిపారు. అంతేకాకుండా మత్స్యకారులకూ ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన మంత్రిని కోరారు. దీనికి స్పందించిన మంత్రి సానుకూలంగా స్పందించారు.

అన్యాక్రాంతమైన భూములను పేదలకు పంచాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిటీలు ఏ భూమిని గుర్తించాయో అర్థం కావడంలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే 165 ఎకరాలు, అనమనపూడిలోని 43 ఎకరాలు తక్షణమే అక్కడ ఉన్న పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పవన్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి, గ్రామస్తులు బుంగ మరియదాసు, కొంగర మేరమ్మ, అనమనపూడి ఏసు పాదం, రవి, కష్ట, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం సమర్పించారు.

IN THE HONOURABLE COURT OF DISTRICT CONSUMER REDRESSAL COMMISSION AT VISAKHAPATNAM
C.C.No. 92 / 2023

Between:
Sri Chattla Murali . . . Complainant.
And:
I.G.K.Electrics., and Others . . Opposite Parties

NOTICE / SUMMONS

To
OP-3: Sytiqhub EV Solutions Pvt. Ltd., R.S.No. 218/1b2b, Near Paragon Industries, Surrampalli Village, Gannavaram,Vijayawada, Andhra Pradesh-521212
. . . . Opposite Parties 3

Please take notice that the above case was filed by the complainants against both of you for causing deficiency of service by the opposite parties and the same was stands posted to serve notice to you for your appearance. Both of you, therefore, required to appear either in person or through an advocate on **09-08-2023 at 10-30 A.M.** before the Hon'ble Commission, failing which both of you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Commission)
Ch.MURALI, Complainant
S/o. Nagireddy,
D.No. 58-11-140/9, NAD Kotha Road, Visakhapatnam-9

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 649/2019

పాదర్తి పవన్‌కుమార్ ...వాది
వర్సస్
పెరుమాళ్ళ శివరామకృష్ణ ..ప్రతివాది

To
పెరుమాళ్ళ శివరామకృష్ణ
తండ్రి కోదండ రామారావు,
లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ప్రొఫెసర్,
మైలవరం గ్రామం,మైలవరం మండలం,
కృష్ణా జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 21-08-2023వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేదీ 27-07-2023 ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

పేరు మార్పు

నేను అనగా లఫంగి రత్న కుమార్ s/o మోహన రావు, డోర్ నెం. 40–16–30,జార్జి పేట, విజయవాడ, యన్ టి ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. కాగా ఇప్పటి వరకు "లఫంగి రత్న కుమార్" s/o మోహన రావు, అని తప్పుగా ప్రభుత్వ రికార్డులయందు నమోదుకాబడినది. కాగా ఇప్పుడు నేను నా పేరును లఫంగి రత్న కుమార్ అని కాకుండా **"లవంగి రత్న కుమార్"** గా మార్చుకుంటున్నాను.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No.85/2021

బిట్వీన్
వాసా వెంకట నారాయణ ...వాది
Vs
శరణం రామ్మోహన్ రావు మరియు వగైరాలు ...ప్రతివాదులు

To
1.తొండెపు తనుజ W/o శ్రీ కృష్ణ హరిప్రసాద్, డోరునెం.8–678, మెయిన్ బజార్, మంగళగిరి టౌన్, గుంటూరు జిల్లా, మంగళగిరి డి.యం.సి.
2.తల్లం జగన్మోహన్ రావు, S/o సుబ్బారావు, డోరునెం.1–3/23–3, సిమెంట్ రోడ్, విద్యాధరపురం, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా, విజయవాడ డి.యం.సి.
3.శ్రీమతి నాగండ్ల రాధ కుమారి W/o సీతారామంజనేయులు, డోరునెం.3–1–98, అంబేద్కర్ రోడ్, రామరాజ్య నగర్, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా, విజయవాడ డి.యం.సి.
4.అడవి నాగేశ్వరరావు S/o నారాయణ మూర్తి, డోరునెం.20–3/1–93, శివా సదనం, అయోధ్య నగర్, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా, విజయవాడ డి.యం.సి.

పై నెంబరు దావాను వాది మీ పై డిక్లరేషన్ నిమిత్తం దాఖలు చేసి కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఎన్ని పర్యాయములు సమన్సు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి ఉత్తర్వుల మేరకు ది.31-07-2023న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10–30 గంటలకు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తీర్మానింపబడును అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయడం అయినది.
వాయిదా:31-07-2023

ఇట్లు
లంకా శివరామ్ ప్రసాద్,
వాది తరుపు న్యాయవాది.

ప్రకటన
In The Court Of The Principal Senior Civil Judge At Vijayawada
SOP 21/2023

Between:
Mathuri Sudha Rani
W/o Uma Maheswara Rao, R/o D.No. 9-54/2A, F.F-1, SRI Residency, Enikepadu Village, Vijayawada Rural Mandal, Krishna District ...Petitinoner
And
Nil ...Respondent

ఇందుమూలంగా యావన్మందికి తెలియ చేయునది ఏమనగా పై నెంబరు దావాలో(SOP 21/2023) యందలి పిటీషనర్ అయిన M.Sudha Rani గారు యందలి పిటీషన్ లో తెలిపిన గొట్టెటి సుబ్బారావు గారికి సోదరి అయివున్నది. యిట్టి స్థితిలో సదరు సుబ్బారావు గారు ది.09-01-2021 వ తేదీన మరణించి యున్నారు మరియు వారు వారి యొక్క జీవిత కాలంలో విజయవాడ Auto Nagar లో గల Sree V.V.N.S Logistics Pvt Ltd కంపెనీ యందు గుమస్తాగా ఉద్యోగం చేసియున్నారు మరియు వారికి సంబంధించిన EPF Amount గుంటూరు లో గల Assistant P.F కమిషనర్ వారి వద్ద ఉండి యున్నది. యిట్టి స్థితిలో సదరు పై తెలిపిన సుబ్బారావు గారికి వివాహము కూడా అయివుండలేదు. మరియు వారి యొక్క తల్లి, తండ్రి వీరి కంటే ముందే చనిపోయినారు. యిట్టి స్థితిలో పై తెలిపిన M.Sudha Rani గారు సదరు జి.సుబ్బారావు గారికి వారసురాలు గా గుర్తించమని పై తెలిపిన కోర్టు యందు పై తెలిపిన పిటీషనును దాఖలు చేసియున్నారు. యిట్టి విషయమై ఎవరికైనా అభ్యంతరాలు వున్నచో పై తెలిపిన కోర్టు వారికి ది.16-08-2023వ తేదీలోపుగా తెలియ చేయగలరు మరియు వారి యొక్క అభ్యంతరాలు ది.16-08-2023వ తేదికి వాయిదా రోజున కూడా తెలియ చేయగలరు అని తెలియచేయుటమైనది.
వాయిదా తేది:16-08-2023
విజయవాడ,
తేది:28-07-2023

ఇట్లు
పై కోర్టు వారి అనుమతితో
I.Subrahmanyeswara Rao,
O.Srinivasa Rao,
Satyanaryanapuram,
Vijayawada,
Ph:9346678145.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ ఫలాలు భవనిర్మాణ కార్మికులకు అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ కే ఇస్మాయిల్ అన్నారు. ఈ సందర్భంగా భవన కార్మికుల సంక్షేమ బోర్డును ఆపివేసిన పథకాలను కార్మికులకి అందజేయాలని కోరుతూ ఉయ్యూరు లేబర్ ఆఫీసర్ రమాదేవికి కార్మిక నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం ఇస్మాయిల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు వైఎస్ఆర్ ప్రభుత్వం పాలనలో సంక్షేమం పూర్తిస్థాయిలో దెబ్బతిన్నని ఆరోపించారు. గతంలో కార్మికులకు క్లైములు వంటి పథకాలు వర్తింప చేసేవారని ఇప్పుడు అన్ని ఆపివేయడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్, భావననిర్మాణ కార్మిక సంఘం పఠాన్ ఖాన్ పాల్గొన్నారు

నూతన సాంకేతికతతో రాణించాలి

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక ఎన్‌టిటిఎఫ్ శిక్షణ సంస్థలో రోఫ్ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. డాక్టర్ సీతారాం జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యలో రాణించాలని చెప్పారు. భవిష్యలో సాంకేతికత ఆవశ్యకతను విద్యార్థులు గుర్తించాలన్నారు. భారత దేశం అభివద్ధి చెందిన దేశంగా మారుతుందని, ముఖ్యంగా మహిళలు సాంకేతిక అంశాలలో రాణించాలని సూచించారు. చంద్రయాన్ ప్రాజెక్ట్ నిర్వహణలో మహిళలు చక్కటి పాత్ర పోషించారన్నారు. ఎన్‌టిటిఎఫ్ ప్రిన్సిపాల్ దండమూడి మహీధర్, కళాశాల ఏవో పద్మజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల కాలంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టీ.కష్ణబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా ఎస్పీ పి.జాషువా, అడిషనల్ ఎస్పీ ఆర్. శ్రీహరిబాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు లతో కలసి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్పందన సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి కష్ణానది ద్వారా పెద్ద మొత్తంలో వస్తున్న వరదనీటి ప్రవాహం పట్ల అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ నేపథ్యంలో అధికారులందరూ శని, ఆదివారాలలో సైతం అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యటించా లన్నారు. కష్ణానది పరివాహక ప్రాంతంలో కట్టలను నిత్యం పర్యవేక్షించాలని, ప్రమాదం పొంచి ఉన్న జిల్లాలోని ప్రధాన కాలువలు, చెరువుల కట్లకు గండి పడకుండా ముందస్తుగా ఇసుక బస్తాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. తూడు, గుర్రపుడెక్కలతో పూడుకుపోయిన మురుగు కాలువలను శుభ్రపరచాలని తద్వారా పెద్ద మొత్తంలో నిలిచిపోయిన నీరు ఖాళీ అవటానికి అవకాశం ఉందన్నారు. డయేరియా, ఇతర వ్యాధులు వ్యాప్తి చెందకుండా పట్టణాలతోపాటు గ్రామాలలో నీటి కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్, బ్లీచింగ్ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు తగ్గించకుంటే మరో పోరాటానికి సిద్ధం

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ భారాలను తగ్గించకుంటే మరో బషీర్‌బాగ్ లాంటి ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తోందని సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు హెచ్చరిం చారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో విద్యుత్ భారాలను నిరశిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాబ్యాలెట్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. డివిజన్‌లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజాబ్యాలెట్ కార్యక్రమంలో పాల్గొని వారి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల చిన్నారావు మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై వెయ్యి కోట్లకు పైగా ప్రభుత్వం భారాలు మోపిందని అన్నారు. ఇప్పటికయినా విద్యుత్ భారాలను ఉపసంహరించు కోవాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సిపిఎం నాయకులు తాతా సాంబయ్య, వాజ శ్రీనివాసరావు, టి తాండవ కష్ణ, కాయల లక్ష్మణరావు, కె ఆనంద్, పి కొండ, వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పి పాఠశాలలో డిజిటల్ విద్యాభోధన

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామ జడ్పీహెచ్ స్కూల్‌లో ప్రభుత్వం నాడు-నేడు ద్వారా స్కూలుకు అందిస్తున్న ప్రోత్సాహంలో భాగంగా శుక్రవారం ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, స్మార్ట్ టీవీ ల ద్వారా విద్యార్థులకు విద్యను బోధించే కార్యక్రమం ప్రారంభించారు. ఏడు ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా 6 ,7 8 ,9 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు చెపుతుండగా, స్మార్ట్ టీవీల ద్వారా మూడు నాలుగు ఐదు తరగతిల వారికి పాఠాలు చెప్పారు. ఏపీ ఫైబర్ నెట్ కూడా ఇన్స్టాల్ చేయటం ఇంటర్నెట్ ద్వారా కూడా రాబోయే రోజుల్లో విద్యాబోధన అందిస్తామని ఉపాధ్యాయులు తెలిపారు. ఇటువంటి విద్య ద్వారా పిల్లలకు బోధన సులభతరమే అవటమే కాకుండా విద్యార్థులకుసబ్జెక్టు మీద పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. గ్రామ సర్పంచ్ యక్కల మాధవి, నాగరాజ్ ఎంపీటీసీ సభ్యులు తేజవతి, మధు పాల్గొన్నారు.

30న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : వాసవీ క్లబ్ గన్నవరం మిత్ర", "గన్నవరం వాకర్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో ఈ నెల 30న గన్నవవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మడుపల్లి బాలకష్ణ మూర్తి శుక్రవారం తెలిపారు. స్థానిక బుద్ధవరం రోడ్డులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యా హ్నాం 2 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, అవసరం అయిన వారికి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు.

మొక్కలే జీవులకు ప్రాణదాతలు

- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి ఘంటసాల : ప్రకతిలో మొక్కలే జీవరాశికి ప్రాణదాతలు అని, ఇప్పుడు మొక్కలు పెంచకపోతే భవిష్యత్తులో జీవరాశి అంతరించిపోతుందని గోగినేనిపాలెం ఎన్.జి.రంగా జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ ప్రకతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మాస్ ప్లాంటేషన్ డే డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాల బాలికలతో పాటుగా, గోగినేనిపాలెం గ్రామ ఉపసర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు, డ్వాక్రా బుక్ కీపర్ సరళ, ఫీల్డ్ అసిస్టెంట్ కొడాలి కొండలు పాల్గొని మొక్కలు వరకు నాటారు. అలాగే ఘంటసాల మండల పరిషత్ కార్యాలయం, మండల తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఎంపీపీ వేమూరి రజిని కుమారి ఆధ్వర్యంలో మహిళలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె.వెంకట సుబ్బారావు, తహసీల్దార్ బి.రామానాయక్, మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైఎస్సార్ క్రాంతి పథం సీసీలు ఝాన్సీ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలి : కలెక్టర్ సతీమణి సుజాత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు ముందుకు వచ్చి మొక్కలు నాటి పెంచాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సతీమణి పి సుజాత పిలుపు నిచ్చారు. ప్రపంచ ప్రకతి పరిరక్షణ దినోత్సవం లో భాగంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఐఎఎస్ అధికారుల సతీమణుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపటట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సతీమణి సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మహిళా జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పి సుజాత మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మొక్కలే జీవనాధారం అన్నారు.మొక్కల వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. తద్వారా భావితరాల వారికి మంచి బహుమతి అందించిన వారమవుతామన్నారు. అనంతరం సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ జిల్లాలో కేవలం మొక్కలు నాటడంతోనే సరిపెట్టకుండా వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం నగరంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గహం-2 లో చిలకలపూడి పాండురంగ ఉన్నత పాఠశాలలో కూడా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి ముడా విసి రాజ్యలక్ష్మి, డిఎస్ఓ పార్వతి, డీఈవో తాహెరా సుల్తానా, ఏపీఎంఐపీ పిడి విజయలక్ష్మి, డి ఎస్ డి ఓ ఝాన్సీ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్ర లీల, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారా మానవాళి మనుగడతో పాటు జీవుల మనుగడ కూడా సాధ్యమవుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో పి శైలజ కుమారి సూచించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తుంగల సుమతి దేవి అధికారులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో వి చౌరమ్మ, ఎంపిటిసి సభ్యులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ప్రకతిని కాపాడటం, మొక్కలు నాటడం మన బాధ్యతని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని మండల అభివద్ధి కార్యాలయం వద్ద ఆయన మొక్కలు పంపిణీ చేశారు. మండలంలోని తాడంకి, మంటాడా, లంకపల్లి, మచ్చమేడూరు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుళు మొక్కలు నాటారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడివాడ రెవెన్యు డివిజనల్ అధికారి పి. పద్మావతి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో, తహశీల్దారు కార్యాలయం వద్ద, హౌసింగ్ కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ , ఎంపీటీసీ సభ్యులు పేరం రాదా కష్ణ వేణి, మెరుగు నరేంద్రరావు, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహీమ్,మండల పరిషత్ అభివద్ధి అధికారి దారపు శ్రీనివాస్, మండల తహాశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి- గన్నవరం :** గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు మోహిని కృష్ణ కుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కష్ణ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాధ్యత గా తీసుకుని మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు సరస్వతి, రమణ, మహా లక్ష్మి, పద్మావతి, మాలతి, కొండల రావు, రాము వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు షేక్ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్నవరం మండలం గోపవరపు గూడెం గ్రామంలో సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అవరనణలో , అంగన్వాడీ కేంద్రాల వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ శ్రీనువనేష్, కో ఆపరేటివ్ బ్యాంక్ మెంబర్ చిట్టినేని కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కొలుసు పటేల్, దేవరపల్లి చిన్నోడు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి :** మండలంలోని మహిళా ఉద్యోగులు మండలంలో 650 మొక్కలను నాటినట్లు ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి శుక్రవారం తెలిపారు. మండలంలో 19 పంచాయతీ, 9 సచివాలయాల పరిధిలో 650 మొక్కలను నాటినట్లు ఎంపీడీవో వివరించారు. ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ వి. నాగభూషణం ఆధ్వర్యంలో ఏవో వాణి, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ఏపీవో నత్త స్ఫూర్తి, పోలీస్ స్టేషన్లో మహిళ ఎస్సై పి. నాగకళ్యాణి, పశు వైద్యశాలలో వి ఏ ఏ బిందు, అంగన్వాడి సూపర్వైజర్ ఎం. శివ నాగమణి ఆధ్వర్యంలో 39 అంగన్వాడి కేంద్రాలలో ఆయా కార్యకర్తలు తదితర చోట్ల మొక్కలు నాటినట్లు ఎంపీడీవో వివరించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామ సర్పంజ్ యం. అశ్విని, పాఠశాల చైర్పర్సన్ మున్నం రమాదేవి, పాఠశాలు ప్రధానోపాధ్యాయిని యం.జ్యోస్నాదేవి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాలిశెట్టి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కలెక్టర్ సతీమణి, జెసి

అవనిగడ్డలో...

గుడ్లవల్లేరులో...

డ్రైడేపై విఎంసి ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ : మలేరియా, డెంగ్యూ వ్యాధులను అరికట్టేందుకు అధికారులు, సిబ్బందితో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని కమిషనర్ స్వప్నిల్ దినకర్ ఫండ్కర్ అన్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం, వెక్టార్ ద్వారా సంక్రమించే వ్యాధుల వ్యాప్తిని అరికట్టే కార్యక్రమంలో భాగంగా స్థానిక 30వ డివిజన్ జివిఆర్‌నగర్‌లో డ్రై డే ప్రచార కార్యక్రమం ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. దోమల వృద్ధి ప్రదేశాలను నిర్మూలించండి, పరిశుభ్రత సంస్కృతిని ప్రోత్సహించండని ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... సీజన్ వ్యాధుల నివారణపై విస్తృతమైన ప్రచారం ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధుల నివారణ ప్రచారంలో సమాజ భాగస్వామ్యం పెరగాల్సి ఉంటుందన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టేందుకు సమిష్టి కషి అవసరమన్నారు. నగరంలో ప్రతి శుక్రవారం - డ్రై డే క్యాంపెయిన్‌లో చురుగ్గా పాల్గొని నగరాన్ని సురక్షితంగా, ఆరోగ్యవంతంగా మార్చడంలో చేతులు కలపాలని కోరారు.

అతి తక్కువ వడ్డీకి యూనియన్ బ్యాంకు రుణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అతి తక్కువ వడ్డీకి త్వరితగతిన ఋణాలను మంజూరుచేస్తున్నామని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ వెంకటరావు అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాడిగడప శాఖ నందు ఋణ వితరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రిటెయిల్, ఎం.ఎస్.ఎం.ఇ. ఋణాలు అతి తక్కువ వడ్డీతో త్వరితగతిన మంజూరుచేస్తున్నామని అన్నారు. ఈసదుపాయాలను ఖాతాదారులు వినియోగించుకుని బ్యాంకు అభివృద్దిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎం.ఎల్.పి. హెడ్ పరమేశ్వరరావు, తాడిగడప బ్రాంచి మేనేజర్ కృష్ణారావు, ఇతర బ్యాంకు శాఖల మేనేజర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ముంచిన వాన... స్తంభించిన రాకపోకలు


ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ...

వారధి వద్ద నీట మునిగిన ఇళ్లు


కృష్ణమ్మ పరవళ్లు...

పెనుగంచి ప్రోలులో వరదల్లో చిక్కుకున్న వ్యక్తిని రక్షించిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం

ఉంగుటూరులో...

నందిగామలో పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

నందిగామలో...

కంచికచర్లలో...

జిల్లా వ్యాప్తంగా 9,555 మొక్కలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించ డానికి దోహద పడతారని డిఆర్‌వో కె. మోహన్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం సబ్ కలెక్టర్ అదితి సింగ్, అధికారులు సిబ్బందితో కలిసి నగరంలోని సబ్ కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్‌కుమార్ కలెక్టరేట్ వివిధ సెక్షన్ అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. జిల్లా నీటి యజమాన్య సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలోని ప్రాంగణంలో డ్వామా పిడి జె. సునీత, సిబ్బదితో కలిసి మొక్కలు నాటారు.జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ప్రకతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐఎయస్ అధికారుల సతీమణుల సంఘం (ఐఎయ డబ్ల్యుఎ) రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటడానికి పిలిపు నిచ్చింది. అందులో భాగంగా అడవులు, జీవనోపాధులు, ప్రజలు, భూమి సుస్థిరత అన్న భావనతో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మార్గదర్శ కత్వంలో జిల్లా వ్యాప్తంగా కార్యాలయాల ప్రాంగణంలో విరివిగా మొక్కలు నాటారు.

మొక్క నాటుతున్న సబ్ కలెక్టర్ అదితి సింగ్

ఆక్వా కల్చర్ అభివృద్దే ధ్యేయం

విజయవాడలో ఘనంగా సీఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మత్స్యకారుల సంక్షేమం కోసం స్థానిక మత్స్య ఉత్పత్తుల వినియోగాన్ని పెంచడం, ప్రత్యామ్నాయ మార్కెటింగ్ సౌకర్యాల కల్పనే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం ముందడుగులు వేస్తోందని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ శాఖామాత్యులు డా. సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ మేరకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో భూమి ఆర్గానిక్స్ నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజులపాటు నిర్వహించే రెండో సీ ఫుడ్ ఫెస్టివల్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఏటా 50 లక్షల టన్నుల మత్స్య సంపద ఉత్పత్తితో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని వెల్లడించారు. ప్రధానంగా చేపలు, రొయ్యల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న మనం వినియోగంలో మాత్రం వెనుకబడి ఉన్నామన్న ఉద్దేశంతో డొమెస్టిక్ మార్కెటింగ్ అనే అంశాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని భూమి ఆర్గానిక్స్ నాలెడ్జ్ పార్ట్నర్ గా సీ ఫుడ్ ఫెస్టివల్స్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 28, 29, 30 తేదీల్లో నిర్వహిసోన్న సీ ఫుడ్ ఫెస్టివల్‌లో రూ.699 కే అన్‌లిమిటెడ్ సీ ఫుడ్ బఫెట్ లభిస్తుందన్నారు. త్వరలో విశాఖపట్నం, కర్నూలు, నెల్లూరు వంటి నగరాల్లోనూ సీఫుడ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఫిష్ ఆంధ్రా..ఫిట్ ఆంధ్రా అనే నినాదాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లేలా మత్స్యశాఖ లక్ష్యంగా పెట్టుకుని ముందడుగులు వేస్తోందని తెలిపారు.

ఫెస్టివల్‌లో అధికారులు

30న రైతు కార్మిక రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి- నందిగామ

మోడీ దుష్పరిపాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడాలని కోరుతూ ఈనెల 30వ తేదీన విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే రైతు కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ పట్టణంలో వాల్ పోస్టర్లను కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు పాలేటి సతీష్, రైతు సంఘం నాయకులు చుండూరు సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి కే గోపాల్ లు మాట్లాడుతూ రైతులు పేదల పాలిట ఉరితాడు కాగల ఎలక్ట్రిసిటీ బిల్లును పార్లమెంట్లో ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలు అన్నిటికీ సమగ్ర పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి చట్టబద్ధత, కనీస మద్దతు ధరలను నిర్ణయించాలన్నారు. వ్యవసాయ పంపు చెట్లకు ఫ్రీ పేడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్లను బిగించరాదన్నారు. దేశవ్యాప్తంగా 500కు పైగా రైతు సంఘాలతో ఏర్పడ్డ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సదస్సులో అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు 33 శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి, హనీఫ్ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై సెమినార్

తిరువూరు : మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వర ఐద్వా జిల్లా ఉపాధ్యక్షు రాలు ఎస్.కుమారి, న్యాయవాదుల సంఘం(ఐలూ) జిల్లా నాయ కులు ఎం.నాగేంద్రప్రసాద్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్.వల్లభనేని రవీంద్ర మాట్లాడారు. రాష్ట్రం మూడు నెలలుగా అగ్ని గుండంగా మారడానికి కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ ప్రభుత్వమే కారణమని అన్నారు. మోదీ ప్రభుత్వం అధికారాన్ని దక్కించుకోవడానికి, పాలనను సుస్థిరం చేసుకోవడానికే నరమేధం చేస్తుందని అన్నారు.

'మహాశక్తి'పై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : తెలుగు మహిళా విభాగం అధ్వర్యంలో విసన్నపేట మండలం, పుట్రెల గ్రామంలో మహాశక్తి పథకాలను వివరిస్తూ చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని టిడిపి నియజకవర్గ ఇంచార్జీ శావాల దేవదత్తు శుక్రవారం ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలు, విద్యార్థులు, యువకులు, రైతులు, కూలీలు, కార్మికులు, వత్తిదారులు తదితర అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవించారని, కానీ సైకో పాలనలో నేడు.అనేక అవస్థ లు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేద న వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి మహాశక్తి పథకాలను అందించి, ప్రతి వారినీ లక్షాదికారిని చేస్తారని చెప్పారు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేకుండా మహిళామణులు హుషారుగా మహాశక్తి పథకాలను ప్రతీ ఇంటికీ వెళ్ళి వివరించటం అభినందనీయమని దత్తు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి విస్సన్నపేట మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణు గోపాలరావు, క్లస్టర్ ఇన్చార్జ్ కవులూరి రాజా చంద్రమౌళి, యూనిట్ ఇన్చార్జి అశోక్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు దొడ్డా కష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు గణపతి రెడ్డి, నాదెళ్ల నాగమణి, బలమూరు నాగపద్మ, కొలికపోగు రామకోటమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాశక్తి పథకాలను ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

అంగన్వాడీ సహాయకుల పోస్టులు భర్తీ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ అర్బన్ పరిధిలో ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ సహాయకురాల పోస్టు భర్తీ చేయనున్నట్లు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అధికారిణి టి. నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విజయవాడ అర్బన్ పరిధిలో సింగ్‌నగర్- 9 (ఒసి/58 డివిజన్) కి సంబంధించి అంగన్ వాడి సహాయకురాల పోస్టులను రోస్టర్‌ను అనుసరించి భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. పోస్టులకు 1.07.2023 నాటికి 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణురాలై ఆదే ఊరికి చెందిన కోడలై వారు ధరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉంటుందన్నారు. ఎస్.సి, ఎస్.టి,మరియు బి.సి. అభ్యర్ధులు కుల ధృవీకరణ పత్రము, నివాస ధృవపత్రము, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్‌ను జతపరచవలెను. పైన తెలుపబడిన అర్హతలు ప్రకారం అంగన్వాడి సహాయకురాళ్ళ పోస్టునకు సెట్‌ల జిరాక్స్ (గెజెటెడ్ ఆఫీసర్ వారిచే అటేస్ట్ చేయించి) పాస్ పోర్ట్ సైజు ఫోటోస్ జతపరచి పోస్టుల భర్తీ కొరకు ధరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు ధరఖాస్తులను ఆగస్టు 5వ తేది సాయంత్రం 5 గంటలలోపు అందజేయవలసి ఉంటుందన్నారు. ధరఖాసులను ఉమా శంకర్ నగర్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో గల సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అధికారిణి, ఐసిడిఎస్ ప్రాజెక్టు విజయవాడ అర్బన్ వారి కార్యాలయము నందు ధరఖాస్తు లు వ్యక్తిగతంగా అందజే యవలెనని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అధికారిణి టి. నాగమణి ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు 944081595.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక,
పదవీ విరమణ, జయంతి, వర్ధంతి,
శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు
అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ
సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.